# కళారంగంలో వేముల కృషి అభినందనీయం


వేముల వెంకటేశ్వర్లు దంపతులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్

- కోదాడ ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

కోదాడ, అక్టోబర్ 1 : తెర సాంస్కృతిక కళా మండలి ద్వారా కళలకు జీవం పోస్తున్న వేముల కృషి అభినందనీయమని ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ అన్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ద్వారా కీర్తి పురస్కారాన్ని పొందిన కేఆర్ జూనియర్ కళాశాల తెలుగు అధ్యాపకుడు, తెర సాంస్కృతిక మండలి అధ్యక్షుడు వేముల వెంకటేశ్వర్లుకు ఆదివారం స్థానిక వైష్ణవి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన అభినందన సభలో పాల్గొని మాట్లాడారు. వెంకటేశ్వర్లుకు తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారం అందించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. కోదాడలో సాంస్కృతిక, కళా రంగాలకు వన్నె పెంచాలని సూచించారు. కోదాడ ప్రాంతంలో కవులు, కళాకారులు, గాయకులకు కొదువలేదని పూర్వం నుంచే కళా రంగాల్లో పేరు గాంచిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చాక కవులు, కళాకారులు, సాహితీవేత్తలకు సముచిత స్థానం కల్పించిందని తెలిపారు. ప్రస్తుతం ఉన్నత పదవుల్లో కవులు, కళాకారులు, సాహితీవేత్తలు ఉన్నారన్నారు. కవులు, కళాకారులకు ప్రభుత్వం ఉపాధి కల్పించిందని తెలిపారు. తెర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ కోదాడ ప్రాంతంలో కళారంగానికి వేముల అండగా నిలబడ్డారని కొనియాడారు. కళ రంగాన్ని మరింత అభివృద్ధి చేసి భవిష్యత్‌లో మరెన్నో అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ మాట్లాడుతూ కోదాడ సాహిత్య, సంస్కృతీ రంగాల్లో ఎదుగుతూ ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా వేములను పూలమాలలు, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. మనం వికాస వేదిక అధ్యక్షుడు పెద్దిరెడ్డి గణేశ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, రాష్ట్ర పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు వై.గోపిరెడ్డి, డాక్టర్ సత్యం, ప్రముఖ సంగీత దర్శకుడు ముక్కెర రమేశ్, పారా సీతయ్య, బద్దం భద్రారెడ్డి, పిల్లుట్ల శ్రీను, రాయపూడి వెంకటేశ్వర్‌రావు, బంగారు నాగమణి, గంధం బంగారు, ఉస్తెల సృజన, వెంపటి వెంకటేశ్వర్‌రావు, నీల సత్యనారాయణ, పాలూరి సత్యనారాయణ, సైదానాయక్, కొవ్వూరి వెంకటరావు, నాయుడు, గోపి, బాల్రెడ్డి, తోట శ్రీను, ఎస్‌కే.మీరా, రేపాల శ్రీనివాస్, పొలిశెట్టి బ్రహ్మం, పీర్ సాహేబ్, కోలా శ్రీనివాస్ పాల్గొన్నారు.

### సామాజిక సేవా కార్యక్రమాల్లో పబ్లిక్ క్లబ్ ముందుండాలి

సామాజిక సేవా కార్యక్రమాల్లో కోదాడ పబ్లిక్ క్లబ్ అగ్రభాగాన ఉండాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సూచించారు. కోదాడ పబ్లిక్ క్లబ్ పాలకవర్గం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. క్లబ్ సభ్యులు వివిధ రంగాల్లో ప్రాధాన్యం కలిగిన వ్యక్తులందరి సహకారంతో విద్య, వైద్య సామాజిక, సేవా రంగాల్లో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సమాజ చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తూ క్లబ్ సభ్యులు ఆదర్శంగా నిలవాలని కోరారు. క్లబ్ నిర్వహించే సామాజిక సేవా కార్యక్రమాలకు తనవంతు సహకారం అందిస్తానన్నారు. ఈ సందర్భంగా క్లబ్ పాలకవర్గం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. తొలుత ఆధునీకరించిన క్లబ్ ఆడిటోరియాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు వక్కవంతుల నాగార్జున, ప్రధాన కార్యదర్శి వల్లూరి రాంరెడ్డి, క్లబ్ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి జగదీశ్‌రెడ్డితోనే యువతకు ఉపాధి

- బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ ముదిరెడ్డి అనిల్‌రెడ్డి
- సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 1 : సూర్యాపేట యువతకు ఉపాధి కల్పించి వారి కండ్లలో ఆనందం నింపుతున్న ఘనత విద్యుత్ శాఖ మంత్రి గుంట కండ్ల జగదీష్‌రెడ్డికే దక్కుతుందని బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ ముదిరెడ్డి అనిల్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో మంత్రి కేటీఆర్ ద్వారా సోమవారం ఐటీ హబ్ ప్రారంభం సందర్భంగా స్థానిక కొత్త బస్టాండ్ బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి ఫ్లెక్సీకి ఆదివారం క్షీరాభిషేకం చేశారు. అనంతరం మాట్లాడుతూ హైదరాబాద్ వంటి నగరాలకే పరిమితమైన ఐటీ హబ్‌ను సూర్యాపేటకు తీసుకొచ్చి పెద్ద ఎత్తున జాబ్‌మేళా నిర్వహించి 200ల మందికి ఉపాధి కల్పించిన ఘనత మంత్రి జగదీశ్‌రెడ్డిదేనని కొనియాడారు. సూర్యాపేటను జిల్లా కేంద్రంగా మార్చడమే గాక ఎవరూ ఊహించని విధంగా అభివృద్ధి చేసి తెలంగాణాకు తలమానికంగా సూర్యాపేటను తీర్చిదిద్దారన్నారు. భావి యువత మేలు కోరి సూర్యాపేటలో ఐటీ హబ్‌ను ఏర్పాటు చేసిన మంత్రి జగదీశ్‌రెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సాయి, రాంచందర్‌రెడ్డి, మన్నెం మధు, దాసరి అరుణ్, మండాది గోవర్దన్, వసంత్, శివారెడ్డి, విజయ్, బన్నీ, అప్పు, ప్రవీణ్ పాల్గొన్నారు.


ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

# కోదాడలో గులాబీ జెండా ఎగురడం ఖాయం

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సైదులు

మోతె, అక్టోబర్ 1 : కోదాడ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శీలం సైదులు అన్నారు. మండలంలోని రాంపురంతండా గ్రామంలో ఆదివారం ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి బీఆర్ఎస్‌లో పలువురు చేరుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు ఎన్ని మాయమాటలు చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. బీఆర్ఎస్‌లో కాంగ్రెస్ కార్యకర్త భూక్య బాలుతో పాటు మరికొందరు చేరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆరె లింగారెడ్డి, జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వర్‌రావు, మైనంపాటి శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు సాజ్యానాయక్, ఎంపీటీసీ భూక్య కవితామహేందర్, నాయకులు దేవేందర్, రవి, మోహన్, నగేశ్, చిరంజీవి, లాలు, రంగా, విష్ణు, వెంకన్న, నాగమణి, లింగమ్మ పాల్గొన్నారు.


గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న శీలం సైదులు, లింగారెడ్డి


సామూహిక భోజనాలు చేస్తున్న గ్రామస్తులు

## వనభోజన మహోత్సవం

మేళ్లచెర్వు, అక్టోబర్ 1 : మండల కేంద్రంలో వన భోజన మహోత్సవాన్ని గ్రామస్తులు ఆదివారం ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ట్రాక్టర్లు, బండ్ల మీద గ్రామ శివార్లలోకి వెళ్లి సామూహికంగా వంటలు చేసుకొని వన భోజనాలు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని పూజలు చేశారు. అనంతరం ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సాహంగా గడిపారు.

## ఓటు హక్కు వినియోగం ప్రతిఒక్కరి బాధ్యత

మఠంపల్లి, అక్టోబర్ 1 : ఓటు హక్కు వినియోగం ప్రతీ ఒక్కరి బాధ్యత అని ఎంపీపీ ముడావత్ పార్వతీ కొండానాయక్, జడ్పీటీసీ జగన్‌నాయక్ అన్నారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఆదివారం శ్రమదానం చేశారు. ఎలాంటి అపోహలకు లోను గాకుండా ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవడం ప్రతీ ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు స్వీప్ ప్రోగ్రాంలో భాగంగా 80ఏండ్లు దాటిన ఓటర్లను సన్మానించారు.

# ప్రజలను చైతన్యం చేసిన మహోన్నత వ్యక్తి గద్దర్

- ఏపూరి సోమన్న


గద్దర్‌ను స్మరిస్తూ పాట పాడుతున్న ఏపూరి సోమన్న

కోదాడ రూరల్, అక్టోబర్ 1 : సమసమాజ స్థాపనకు తన కలాన్ని కత్తి చేసి, మాటలను తూటాలుగా ధరించి, గానంతో ప్రజలను చైతన్యం చేసిన మహోన్నత వ్యక్తి ప్రజాయుద్ధ నౌక గద్దర్ అని ప్రజా గాయకుడు ఏపూరి సోమన్న కొనియాడారు. కోదాడ పట్టణ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో తెలంగాణ జేఏసీ అధ్యక్షుడు కందుల మధు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన గద్దరన్న యాది సంస్మరణ సభలో పాల్గొని మాట్లాడారు. గద్దర్‌ను గుర్తు చేసుకుంటూ ఆట పాటలతో సభికులను అలరించారు. ఈ సందర్భంగా శ్రీకాంతాచారి తల్లి కాసోజు శంకరమ్మ గద్దర్ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వీరితో పాటు నల్లగొండ గద్దర్ కాసర్ల నర్సిరెడ్డి, పలువురు కళాకారులు, గాయకులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ ప్రియాంక

మునగాల, అక్టోబర్ 1 : ఓటరు నమోదు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ ప్రియాంక అన్నారు. మండలంలోని నారాయణ గూడెం గ్రామంలో నూతన ఓటరు లిస్టును ఆదివారం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ మరణించిన వారి ఓటర్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఓటర్లు తమ ఓటును జాబితాలో గానీ, మీ సేవలో గానీ, తాసీల్దార్ కార్యాలయంలో చెక్ చేసుకోవాలని ప్రజలను సూచించారు. చెక్ యువర్ ఓట్ అనే కార్యక్రమాన్ని తాసీల్దార్ కార్యాలయంలో ప్రతిరోజూ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తాసీల్దార్, ఆర్ఐ, ప్రజలు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : వృద్ధులు, వికలాంగులు పోలింగ్ స్టేషన్ వెళ్లకుండా ఇంటి వద్దే ఓటు వేయవచ్చని జేసీ వెంకట్‌రెడ్డి అన్నారు. ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆర్డీఓ జగదీశ్‌రెడ్డితో కలిసి అవగాహన కల్పించారు.

మఠంపల్లి : ఓటర్లు తమ ఓటును చెక్ చేసుకోవాలని తాసీల్దార్ మంగ సూచించారు. స్థానిక తాసీల్దార్ కార్యాలయంలో ఆదివారం ఆమె మాట్లాడుతూ ఆదివారం నుంచి నెల రోజుల పాటు ఓటర్లు తమ ఓటు సరిచూసుకోవాలని సూచించారు.

## హైదరాబాద్‌కు తరలిన ఆర్యవైశ్యులు

బొడ్రాయిబజార్, అక్టోబర్ 1 : ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ గ్లోబల్ కార్యవర్గ సభ్యులు ఈగ దయాకర్ గుప్తా, జిల్లా అధ్యక్షుడు మిర్యాల శివకుమార్‌లు కోరారు. వికాస వేదిక ఆధ్వర్యంలో హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన వైశ్య గర్జనకు తరలివెళ్లారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**వర్కర్స్ కావలెను**
శ్రీరాజరాజేశ్వరి ఆటోమొబైల్స్, సూర్యాపేట నందు పనిచేయుటకు (స్త్రీ మరియు పురుషులు) కావలెను. సంప్రదించగలరు. సెల్: 9848432971, 8519832971.
NLG-323421

**WANTED**
★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380-All

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |